# జోయ్ మోర్క్స్ గరల్

ఎ ఎస్ ఆర్ చంద్రప్రసాద్

"ప్చ్ చిదానంద వరస నాకేం నచ్చ లేదు" అన్నాడు సుబ్బారావు పెదవి విరిచి,

అందరూ వాడికేసి ఆతృతగా చూశారు.

"ఏం నేను అప్పారావుకంటె తీసిపో లేదే" అన్నాడు అప్పారావుకేసి తిరిగి చిరునవ్వు నవ్వుతూ. అప్పారావు నేల చూపులు చూశాడు.

సుబ్బారావు తెల్ల మొఖం వేశాడు, "ఏమిటి నువ్వనేది?"

"వాణ్ణే వాడుగు వాడే చెపుతాడు. వాడు అందమైన వాళ్ళ మామయ్య కూతుర్ని పెళ్లి చేసుకోబోతున్నాడు."

అంతా ఎవరి ముక్కులమీద వాళ్ళ వేళ్ళు వేసుకున్నారు

అప్పారావు ప్రదర్శించిన ఇన్‌డిసిప్లిన్ నిరసించారు.

"అందంగా వున్నది వాళ్ళ మావయ్యా? వాళ్ళ మావయ్య కూతురా?" మెద రిక్కించి క్యూరియస్‌గా అడిగాడు శర్మ.

"ఏరా నిజమేనా ?" అప్పారావుని నిలదీసి అడిగాడు సుబ్బారావు ప్రసిడెంట్ హోదాలో.

"ఔనట్రా! నాకూ తెలియదు యివాళే మా నాన్న ఉత్తరం రాశాడు" అత్తగారి ముందు అల్లుడిలా తలొంచుకొని సిగ్గు పడుతూ అన్నాడు అప్పారావు.

"హరి భడవా! ఎంత దుర్మార్గం! హెంత దుర్మార్గం! శర్మ సహించరాని నేరం, వార్నింగ్‌కి కూడా అవకాశం లేని అపరాధ వీణ్ణి తక్షణం బర్తరఫ్ చెయ్యాలి" అరిచాడు శాస్త్రి

"స్స...అమ్మాయిలూ మీరాగండి. హేట్ ది లేడీ అసోసియేషన్ ప్రసిడెంట్ హోదాలో మిగిలిన మెంబర్లయిన మీ ముందు వాణి శిక్షిస్తున్నాను. మొత్తం రెండు శిక్షలు. ఒకటి - వాడి ఖర్చులో మనం డిన్నరు తింటం, రెండు - వాణ్ణి హేట్ ది లేడీ అసోసియేషన్‌నించి ఒక వారం రోజులు అనగా మళ్లీ ఆదివారం వరకు సస్పెండ్ చేస్తున్నాను" అన్నాడు సుబ్బారావు గంభీరంగా.

మెంబర్లంతా చప్పట్లు కొడుతూ హాహా కారాలు చేశారు. అప్పారావు రుమాలు తీసి. ముక్కు చివర అంటుకున్న సిగ్గు, ఆనందం తుడుచుకున్నాడు.

"ఇంతకీ చిదానంద్ ఏం చేశాడో తేలాలి" అన్నాడు ఏక్టివ్ మెంబర్ శాస్త్రి.

"అవును. తేలాలి. వీడు ఆడవాళ్ళు ముట్టుకున్న పుస్తకాల్ని తాకి అపవిత్రుడై పోయాడు. నిన్న నేను కాలేజీ దగ్గర తోటలోకి వెళ్తూ చూశాను. అప్పుడు వీడు లేడీస్ వెయిటింగ్ రూమ్ ముందునుంచి వెడుతున్నాడు. వీణ్ణి పిలిచి వెయిటింగ్ రూము గుమ్మంలో నుంచున్న శారద వీడి నోట్సు పుస్తకం అడిగి తీసుకుంది" అన్నాడు ఆచారి పాతకాలపు పంచాయితీ మెంబర్లాగా!

"ఏరా! నిజమేనా?" అన్నాయి ఒకేసారి బోల్డన్ని గొంతులు.

"ఔను! నిజమే! నేను ఆమెను ప్రేమించటం లేదుగా."

"ఏమో? ఎవడు చూడొచ్చాడు?" శాస్త్రి.

"లేకపోతే నోట్సెందుకిచ్చావు?" శర్మ.

"యిప్పుడు కాకపోతే తర్వాతైనా ప్రేమిస్తావు!" ఆచార్య.

"ఔను నిజమే. యిప్పుడు ప్రేమించక పోయినా తర్వాతైనా తప్పకుండా ప్రేమిస్తాడు. ఫమిలి యారిటీ బ్రీడ్స్ లౌ బిట్వీన్ ఎ బోయ్ అండ్ గరల్ అన్నాడు ప్రేమ కవి. కాబట్టి వీణ్ణి నమ్మలేం!" అన్నాడు సుబ్బారావు.

"అంతే మరి. యీ వయస్సులో ఒక సెక్స్‌మీద మరొక సెక్స్‌కు ఉండే దురభిమానమే ప్రేమ యనంబడు, అన్నాడు చిన్నయ్యాసూరి ప్రేమ వ్యాకరణంలో" అన్నాడు రామకృష్ణ.

నేను కొంచెం చిరాకు నటించి "ఇంతకీ ఏమిటోయ్ మీ గోల" అన్నాను.

"వయస్సులో ఉన్న ఆడదాన్ని ప్రేమించటం గాని, చివరికి ఆ గాలి సోకి అపవిత్రత పొందటంకాని కూడదన్నది మన హేట్ ది లేడీ అసోసియేషన్. ముఖ్య సిద్ధాంతమని ఒప్పుకుంటావా?" అడిగాడు సుబ్బారావు.

"ఒప్పుకుంటాను కాని గాలి సోకటం తప్పనుకోను."

"ఒరేయ్ ప్రసిడెంటూ వీడు రివల్యూషనరీగా తయారైపోయాడు ఆడగాలి సోకింది."

"షూట్ ది ఫెలో."

"ఒరేయ్ మెంబర్లూ యిక్కడ ప్రసిడెంటున్నాడు నేను సెక్రటరీని.మీరందరూ మాట్లాడకండి" అన్నాడు రామకృష్ణ.

"పోవోయ్ బోడి సెక్రటరీ ప్రేమ గురించి నీకేం తెల్సు?" అన్నది ఒక కంఠం.

"ఇంతకీ నువ్వు శారద గాలి తగలకుండా పవిత్రత కాపాడుకుంటావా లేదా?" ప్రశ్నించాడు సుబ్బారావు.

"మనమంతా రూమ్ 307లో కూర్చున్నప్పుడు ఆడగాలి మరి మీ అందరికీ సోకటంలా? ఆ దగ్గరేగా వైటింగ్



రూముంది!'' అన్నాను.

''హోయ్... హోయ్,,. .హోయ్'' అన్నాయి నాలుగైదు కంఠాలు.

''అది విధికృతం. మనవేం చెయ్యలేం పైగా అటునుంచి వీచే గాలి వీలైనంత వరకు పీల్చటం మానేస్తున్నాం'' సుబ్బారావు.

నాకో పాత సంగతి గుర్తుకొచ్చి అన్నాను: 'ఏడిశావ్, ఓసారి గట్టిగా గాలి పీలిస్తే మల్లెపూల వాసనొస్తోందిరోయ్ అని నువ్వే అన్నావు.'

''ఆ...దుర్మార్గుడా. అయినా అప్పటికి మన హేట్ ది లేడీ అసోసియేషన్ మువ్మెంట్ బయల్దేరి ఉండదు'' అన్నాడు సుబ్బారావు తప్పించుకోటానికి చూస్తూ.

''అయితే నేను వీలైనంతవరకు ఆ గాలి నాకు తగలకుండా గాలి వీచే వేపు నుంచే మాట్లాడతాను.''

''అప్పుడింకా ప్రమాదం. నీ గాలి ఆమెకు సోకుతుంది. అసది ప్రేమించిందంటే నిన్నో పట్టాన ఒదిలిపెట్టదు. పూర్వం....అయినా ఎందుకులే'' అన్నాడు

ఆచారి!

"పూర్వ గాథ వివరించుమది ఆచారీ" అన్నాడు శాస్త్రి.

"పఠికుల కోరిక" అన్నాడు అప్పారావు.

"పూర్వం విశ్వామిత్రుడను బోడ్డు జడలున్న మగాడు ఒక్క జడ గల 'మేనక' యను కాశ్మీర యువతిని... కాదు.. యువతిచే ప్రేమించబడి,. భరతుడను మునిని బడసిన శకుంతల యను అందమైన పుత్రికని కనుటచే మనము భారతీయులమైతిమి."

"హారి దౌర్భాగ్యుడా! అదా కంక్లూజెన్, నీకు తెలుగు కూడా రాదురా!" శాస్త్రి.

"ఆర్డర్! ఆర్డర్! వాడికి తెలుగు రాక పోవటం కాదు. మనకు కావలసిన కంక్లూజన్" సుబ్బారావు అందుకున్నాడు.

"అవన్నీ పాత కథలు. అందాకా ఎందుకు. 'పెండ్లి పిలుపు' సినిమాలో చూడండి, ఓ అమ్మాయి, అబ్బాయి, పడిపోయిన పుస్తకం గురించి కాపేపట్లోనే ప్రేమించేసుకుంటారు."

"నువ్వే తగ్గరా! చివరికి పీడ్డి కండెమ్డ మెంబర్‌గా రివర్ట్ చేశాం ఎవరికన్నా ఆక్షేపణ ఉందా?" సుబ్బారావు అడిగాడు.

"లేదు ప్రభూ" అన్నాడు అప్పారావు.

యింక మాట్నీకి టైమౌతోంది కాబట్టి అందరు లేచాం!

• • •

ఒకానొక సాయంత్రం అందరం కలిసి కుళాయిల చెరువు గట్టుకి షైరు వెళ్ళాం. ఒక్క సుబ్బారావు మాత్రం ఏదో పని మీద టౌన్‌లోకి వెళ్ళాడు. కొంతసేపు పిచ్చాపాటీ కబుర్లయాక అందరం వరసగా గట్టు పంచన పడుకున్నాం. ఆచారి భావ గీతాలు పాడుకుంటున్నాడు.

"ఎవరో నా హృదయ నాళమును తునియలుగా...ననాననన..." అంటూ.

మిగిలినవాళ్ళం సిగరెట్లు కాల్చుకుంటూ ఆలోచనల్లో పడ్డాం.

యింతలో రెండు ఎర్రటి స్లిప్పర్లు, రెండు లేత పాదాల్ని కావలితెచుకుని, మా తలలపై నుంచి వెళ్ళిపోతూ 'టిక్కుటిక్కు' మని రీవిగా అన్నాయి

'టిక్కుటిక్కు' అంటే వాటి భాషలో "యిటు చూడండోయ్ కుర్రాళ్ళూ ' అనిట అర్థం.

ఎల్లాగో ఆ స్లిప్పర్ల భాష మా కర్థమై తలెత్తి చూసేటప్పటికి స్లిప్పర్లు ముందు కెళ్ళిపోయాయి.

అది హంస గమనంలో కదిలిపోతున్న ఒక సుందరమైన యవ్వనవతి యొక్క సుందరమైన వెనుకభాగం. సుందరమైన వెనుకభాగం సుందరమైన యౌవనవతిది అనటం తెలివితక్కువ మాటని శర్మ ఒక జెనరల్ అబ్జర్వేటరీ డిసిషన్ యిచ్చినా, తను కూడా తెలివితక్కువవాడై పోయాడని వాడి మొఖం చెప్పకియే చెప్పతోంది.

"ఎవ్వరా వెనుదిరిగి చూడని... తరుణి?"

"హంసాలస మంద యాన"

"వికచాదుల కోమల నీరజాస్య."

"బాలాలికు లాళి నీల కుటిలాలక."

"లోల విశాల నేత్ర,"

"కుత్కీల తనూజ"

"షటప్ రాంగ్ డిస్క్రిప్షన్"

'నువ్వే షటప్పు నాది బ్యూటిఫుల్ డిస్క్రిప్షన్."

"మరి కుక్కల తనూజ అంటా వేం? ఆ అమ్మాయి అంత సన్నంగా నాజూగ్గా వుంటేను."

"పార్వతీదేవి అంత అందమైనదని డిస్క్రైబ్ చేశాదోయ్ వాడు"

'అయితే అవచ్చుగా ఆ పదం వాడ కూడదురా!"

"ఏవిటోయ్ పెద్ద నువ్వు మాట్లాడ తావు! అ అమ్మాయి మొఖం చూసే అన్నావా? ఇక చామల కోమల నీరజాస్య అని?"

"లోల విశాలనేత్రా? తింత్రిణీనయనా? నువ్వు చూశేడిశావేవిటి? లేకపోతే."

"అంతెందుకురా! మత్కీల తనూజన్న ప్పుడే వాడు ఎస్సేలు ఒట్టీపడతాడని తేలి పోయింది."

"మీరు వాడిన సమాసాలు ఒట్టి కావా బాబూ?"

"ఒరేయ్! సమాసాలంటే గుర్తొచ్చింది కొత్తగా పి. యు. సి. లో చేరిన సుబ్బమ్మ....!

"సుబ్బమ్మ, పుల్లమ్మా-మీకెందుకురా. ఆడాళ్ళగురించి? మీరంతా ఎసోసియేషన్ మెంబర్లు కారూ? ఒక ఆడదాన్ని వర్ణించ డంలో ఒకళ్ళతో ఒకళ్ళు దెబ్బలాడుకుని. మహాపరాధం చేశారని ప్రెసిడెంటుతో చెప్పి మీకు శిక్షలు వేయిస్తా చూడండి" అన్నాను ఫోజులో

"ఎవరా తరుణి అని మొదలుపెట్టింది నువ్వేనని గుర్తుతెచ్చుకో" దాంతో అందరం సంధిచేసుకున్నాం. యీ కు. చె. గ. (కుళాయిల చెరువుగట్టు) సంధి ప్రకారం యీ రోజు సంగతులు ప్రెసి డెంటుతో ఎవరూ చెప్పకూడదు.

* * *

ఆచారి "కు కూ ." అంటూ కూనిరాగం తీస్తూ టాయ్‌లెట్ అవు తున్నాడు. అప్పారావు వాళ్ళ మావయ్యా కూతుర్ని గురించి కలలు కంటున్నాడు. సిగరెట్ పొగ వదుల్తూ శాస్త్రి మంచంమీద వెల్లకిలా పడుకుని మెడకిందకి వేలు వేసి ఆలోచిస్తున్నాడు. రామకృష్ణ ఆచారిపెట్టిని దప్పు వాయిస్తున్నాడు.

ఈ తరుణంలో శర్మ శరవేగంతో 'ఒరేయ్ ప్రెసిడెంటూ ఏక్సిడెంటు!' అంటూ వగరుస్తూ వచ్చి క్షణం చూచి కొయ్యబారిపోయి "ఏరా సుబ్బా రావేడీ" అన్నాడు.

సుబ్బారావు లోపలి గదిలోంచి వస్తూ "ఏమిటి" అన్నాడు.

"అబ్బే మ . మరేం లేదూ....ఉ"... అంటూ సిగ్గుపడ్డాడు శర్మ

"చెప్పేడవ్వోయ్! మనలోమనకి సీక్రె టేమిటి?" అన్నాను నేను. శర్మ అమాయకంగా ముఖంపెట్టి "అదికాదురా యివ్వాళ ముగ్గురాడాళ్ళు నన్ను ఒక్కణ్ణిచేసి ఏడిపించారు" అన్నాడు.

మేమందరం గొల్లుమన్నాం.

"తప్పు నవ్వకండి" ప్రెసిడెంటు సీరియస్‌గా అన్నాడు.

"ఐతే నువ్వేడిచావా?" శర్మని ప్రశ్నించాడు రామకృష్ణ

"అబ్బ నవ్వేరుకోరా! సంగతేమిటో చెప్పనీ" సుబ్బారావు.

"ఇవ్వాళ కాలేజీ లేదుకదాని, బొటానికల్ గార్డెన్స్‌లో చదువుకోటాని కెళ్ళాను. కొంచెంసేపు చదివి ఏదో ఆలోచిస్తూ కూర్చున్నాను. ఇంతలో ముగ్గురమ్మాయిలు, ఒక హేమ, యిద్దరు కొత్తమ్మాయిలు కలిసి వచ్చారు బహుశా కొత్తమ్మాయి లిద్దరూ పి యు సి లో చేరుంటారు, ఒకామె "ఏమిస్వామీ! ఈ కాననం బునకేతెంచిరి" అంది యింక మిగిలిన యిద్దరూ వరసగా అందుకున్నారు.

"తమరు జడవారులా?"

"మరి జడలు లేవేం?"

"నవరం కావాలా?"

"తపస్సు చేయుచున్నారా?"

"ఎవరి గురించి?"

"ఏ సుందరిని గురించి?"

'అయో! అపచారం, ఆయనకి ఆడవాళ్ళంటే అసహ్యమే!"

"అ గాలే పిల్చరా."

"పాపం! వాళ్ళ నాన్నగారే పాలిచ్చి పెంచారనుకుంటా.."

అందరూ గట్టిగా నవ్వారు.

"మరి నువ్వేమన్నావు?" సుబ్బారావు

"ఏవంటాను వయస్సులో వున్న ఒంటరి మొగాడు కనిపిస్తే యీ ఆడాళ్ళ కెంత చులకన? ' అన్నాను. పొట్ట చెక్కలయ్యేటట్టు నవ్వారంతా!

"అప్పుడు వాళ్ళేవన్నారు?" శాస్త్రి.

"మీలాగే నవ్వి వెళ్ళిపోయారు"

"ఇది పురుష జాతికే అవమానం. ముఖ్యంగా మన హేట్ ది హేపి అసోసియేషన్‌కి. దీనికి ప్రతీకారం జరిపి తీరాలి" అన్నాడు సెక్రటరీ రామకృష్ణ పిడికిలి బిగించి.

సుబ్బారావూ ఆ ధోరణిలోనేవున్నాడు. "సరే కనుక్కుందాం హేమ యిల్లు తెలుసా ఎవరికన్నా?'

"నాకు తెలుసు' అని కటిక్కని శాస్త్రి నాలిక్కరుచుకున్నాడు.

"నీకు ఒక ఆడదాని యిల్లెందుకు తెలిసింది" అనే ప్రశ్న అందరి నాలుకల చివరికి వచ్చినా ఎవరూ అడగలేదు.

"సరే వెడదాం" అన్నాడు సుబ్బారావు.

అందరం వారికి ప్రిపేరయి బయలుదేరాం.

"ఎరేయ్....ఎవరికి తోచింది వాళ్ళది గేయండి గట్టిగా నేను మొదలెడతాను.

శర్మకి క్షమాపణ చెపుకుందాం'' అని కాషన్ యిచ్చాడు యింటి ముందుకి రాగానే సుబ్బారావు.

"అరుగో వాళు ముగ్గురేరా!''అన్నాడు శర్మ కసిగా వరండాలోని ముగ్గురమ్మా యిలూ మా పటాలాన్ని చూసి ఆశ్చ ర్యంతో నోళ్లు తెరుచుకుని నుంచున్నారు. అందులో కొంచెం పొట్టిగా ఉంగరంలో రాయిలా మెరిసిపోతున్న ఒకమ్మాయి. సుబ్బారావు కేసి వింతగా చూసింది. చూసి సినిమాలోలాగ 'బా ...వా....!' అంది టెంపో నిలిపి. "ఓ రా ణీ . !'' అన్నాడు సుబ్బిగాడు అదే టెంపోలో. కానీ ఒకళ్ల కోసం ఒకళ్లు చేతులు చాపుకో లేదు. తర్వాత ఓ అరగంటసేపు (అంటే ఓ అరనిముషం సేపు) వాళ్ళు ఒకళ్ల నొకళ్ళు ఒళ్లంతా కళ్ళు చేసుకొని చూస్తుంటే మేమంతా మతిపోయి వాళ్ల కేసే గుడ్లప్పగించి ఉండిపోయాం.

ఆ తర్వాత డైలాగులు సుబ్బారావు, వాళ్ల రాణియే నడుపుకున్నారు. ''ఇక్కడ పి. యు. సి. లో చేరి వారం అయింది. నువ్వు కనిపిస్తావని కళ్లు కాయలు కాసే టట్టు రోజూ కాలేజీలో చూస్తున్నాను.''

''అరెరె అంతెందుకు రాణీ కాకితో కబురంపితే నీ ముందుకు వచ్చి వాలేవాణ్ణి కదా.''

మేమంతా సుబ్బిగాడి పతనానికి ముక్కులమీద వేళ్లేసుకు చూస్తున్నాం.

''కబురంపటానికి నీ అడ్రసు కావా లవి తెలుస్తే కదా!''

"ఔనౌను పాపం, ప్చ్'' అన్నాడు సుబ్బులు విచారంగా!

తర్వాత ఎవరెక్కడున్నదీ, యెలా వున్నదీ గడగడా అరుగేసుకుంటూ చెప్పేసు కుంటున్నారు.

ఇంతలో హేమ ఒక పెద్ద జంబు ఖానా తెచ్చి పరిచి "నుంచునే వున్నారు పాపం కూర్చోండి ''అంది ప్రెసిడెంటుని.

"ఆడవాళ్ళు వాళ్ళ చాప మీదా మేము జంబుఖానా మీదు కూర్చున్నాం.

''అయితే మీ నాన్న ఉత్తరం.'' అన్నాడు సుబ్బారావు.

''నేను గట్టిగా గిల్లి, మెల్లిగా మనం వచ్చిన పనిరా'' అన్నాడు.

వాడపలు వినిపించులేదు.

హేమ కాఫీ తెచ్చి అందరికీ యిచ్చింది.

సుబ్బిగాడు కాఫీగ్లాసు చేత్తో పుచ్చు కొని, కాఫీతో రాణి సౌందర్యాన్ని కలుపు కుని గడగడా తాగేస్తున్నాడు.

నా కిలా బాధ కలిగి వాణ్ణి. ఇంకొంచెం గట్టిగా కాలిమీద గిల్లాను.

"స్స ...స్స ...అన్నాడు'' కాలు రాసు కుంటూ

హేమ పక పకా నవ్వింది.

''చిదానంద్ గారూ ఆయన్నెందుకు అంత బంధిస్తారూ?'' అంటూ. అందరం తెల్లబోయి హేమకేసి చూశాం. అప్పటికి కానీ ఈ లోకంలో పడలేదు సుబ్బారావు. హేమ నవ్వుతూనే వుంది. మా కందరికీ

ధైర్యం వచ్చింది

రామకృష్ణ ఏదో దబాయించబోయాడు, కానీ శాస్త్రింకా ముందుగా మాట్లాడేశాడు.

"థాంక్సండీ యింత తొందరలో మా కందరికీ కాఫీ ఎల్లా తెచ్చారండీ మీరు" ప్రశంసిస్తున్న కంఠంతో అన్నాడు.

వెధవ. హేమ వాడి ఫేవరేట్.

"మరేమిటనుకున్నారు ఆడవాళ్ళంటే" అంది హేమ.

"సావిట్లో కామధేనువుని కట్టేసుకున్న దేవేంద్రుడి చెల్లెలలాగ."

"అబ్బో మీ గొప్పలు చాలా విన్నారులెండి. మా శర్మ నెందుకేడిపించారు?" అని కొంచెం కోపంగా అన్నాడు రామకృష్ణ.

వాడంత చవటలాగ ప్రవర్తిస్తాడనుకోలేదు నేను. ఆడవాళ్ళు ముగ్గురూ ఒక్కక్షణం విస్తుపోయి తర్వాత పకపకా నవ్వేశారు.

"మేమేం గిల్లామా! కొట్టామా మీ శర్మగారు ఏడవటానికి "

"సరదాగా! ఏడిపించుంటారు ...అంది రాణీ వెటకారంగా."

"యిహిహీ" అంటూ ఆ నవ్వే ఆడవాళ్ళతో గొంతుకలిపాడు సుబ్బారావు.

"యిహిహీ అంటా వేరా? మీ రాణీ వేసిందనా విట్టు" అన్నాను నేను కసిగా.

"వెధవ ఆడాళ్లు వేసిన విట్టుకి నవ్వాడు "న్నాడు శర్మ వాడికి ముళ్ళ మీద కూరున్నట్టుంది.

"ఏం ఆడవాళ్ళు మీ కెందులో తీసిపోయారు" అంది మధ్యలో వున్నమ్మాయి

కానీ రాణీ అడ్డు యొచ్చి ఖంగున అడిగింది. "వుండవోయ్ లతా! ఏం బాబూ! మీరు హేట్ ది లేడీ అసోసియేషన్ పెట్టారటగా!"

ఆ ప్రశ్నకి రామకృష్ణ జవాబు చెప్పాడు.

"అసలు ఆడవాళ్ళని నమ్మకూడదు పచ్చి మోసగాళ్ళు వాళ్ళు పైగా ఏ అసోసియేషనైనా స్థాపించుకోవటానికి హక్కు యిండియాలో ప్రతి సిటిజన్‌కీ వుంది" అన్నాడు కాబోయే లాయరు ఆచారి.

"అయినా దాంట్లో ఒకతెగని అవమానించే పద్ధతి వుంది కాబట్టి మీ సంఘ సభ్యులందర్నీ ప్రాసిక్యూట్ చేయిస్తాను." అని దబాయించింది రాణీ.

(ఆమె జడ్జీ అవుతుందని ఆమె జాతకంలో ఉన్నట్టు సుబ్బారావు తర్వాత చెప్పాడు.)

ఆచారి "హ హ్హా హ్హా' అంటూ విలన్‌లా నవ్వుతూ.

"మీకు సాక్ష్యం యిచ్చేదెవరు? మళ్ళా మమల్నే బతిమాలుకోవాలి ' అన్నాడు.

"అయినా దేశంలో ఆడవాళ్ళచే మోసగించబడిన మొగాళ్ళు ఎక్కువున్నారో మొగాళ్ళ చేత మోసగించబడిన ఆడాళ్లెక్కువున్నారో స్టేటిస్టిక్స్ కలెక్టు

చెయ్యండి తెలుస్తుంది'' అంది లత.

"ఏమీ ఆ స్టేటిస్టిక్స్ మా కెందుకమ్మా మేవేం ఎం. ఎల్. ఏకి కదుతున్నామా'' అన్నాడు శర్మ

"అసలు మహా భారత యుద్ధం తెచ్చిం దెవరు! ఆడదేగా!''

"ఎందుకని? మీ మగాళ్ళు చేసిన అవక తవకలకే'' అంది హేమ. ప్రోమ్ఖుగా.

"అయినా మా కవన్నీ తెలియదు. పైగా సుమతీ శతకంలో కూడా చెప్పాడు ఆడాళ్ళని నమ్మద్దని కదురా ఆచారీ!'' అన్నారు అప్పారావు కల్పించుకుని.

"అవునవును అసలు నమ్మొద్దన్నాడు. అన్నాడు ఆచారి ఉలిక్కిపడి.''

ఇంత మంచి యిన్ని మాట్లాడినా సుబ్బారావు పన్ను బయట పెట్టి ఒక్క మాట కూడా మాట్టాడలేదు. కారణం అగ్రాహ్యం.

"ఒక రీజను, లాజిక్కూలేని వాళ్ళకేం చెబుతాం.'' అంది చిరాగ్గా.

"మమ్మల్నేం చెప్పమంటం లేదే మా శర్మకి క్షమాపణ చెప్పండి చాలు'' అన్నాడు కంక్లూజన్ కొచ్చి రామకృష్ణ.

"మేమేం తప్పుచేశామనీ . క్షమాపణ చెప్పుకోటానికి?'' అంటూ దీర్ఘం తీసింది లత.

"ఏమి చెప్పం! కావాలంటే.' ఫలానా ఆడపిల్లలు మా 'శర్మ నేడిపించారూ అని ప్రిన్స్‌పాల్‌కి రిపోర్ట్ చేసుకొండి లేకపోతే కోర్టులో దావా వేసుకొండి సాక్ష్యం మేమే చెబుతాం అంతగా ప్రాధేయపడితే'' అంది రాణి హేళనగా మా ముఖాలవంకచూస్తు.

రామకృష్ణ అన్నాడు "చూశార్రా ఆడ ళ్ళంటే ఇంత మొండివాళ్ళు కనకనే నేన సలు మన ఆసోసియేషన్ లేవతీశాను.''

"ఆసోసియేషన్ కాకపోతే జెండా ఇచ్చుకుని ఊరేగండి'' అంది రాణి

"మా బావే పెద్ద జండా పుచ్చుకుని ముందు నుంచునేది. వాడే ప్రెసిడెంటు'' అన్నాను నేను కొంచెం రోషంగా.

హేమ పకపకా నవ్వింది. "ఎంత అమాయకులండీ యింకా ఆయన మీ ఆసోసియేషన్ మెంబరను కుంటున్నారా యిక్కడికి రాగానే రిజైన్ చేశారు'' అం..

"అంతా శర్మ . మీ శాస్ .... ఐమీన్ మా శాస్త్రికూడా అట్లాగే కనపడు తున్నాడు వాలకం చూస్తే'' అన్నాడు అప్పారావు.

"అయితే మీరు క్షమాపణ చెప్పరన్న మాట ' అన్నారు రామకృష్ణ ఆఖరుసారిగా

"చెప్పం ముమ్మాటికీ చెప్పం . ''

ఖంగుమన్నాయి మూడు కంఠాలు.

"సరే అయితే అదేవో మనమూ చూద్దాం రండ్రా పోదాం'' అని దబా యింపుగా లేచాడు రామకృష్ణ. అందరం లేచేం. రాణి నవ్వుతూ అంది'' మరి మేం శలవు తీసుకుంటాం.''

"ప్చ్ మన ఫేమంతా పడిపోయిం దిరా'' అన్నాను కాని విచారంగా....

తర్వాత యీ ఫాల్‌కంతకీ కారకుడైన సుబ్బారావుని కడిగేశాం.

"ఒరేయ్ ఒరేయ్ మనం మర్చిపోయి ఆడాళ్ళిచ్చిన కాఫీ తాగేశాం" రామకృష్ణ.

* * *

తర్వాత ఆదివారనాడు "కంప్లెంట్స్ ప్లీజ్" అన్నాడు సుబ్బారావు.

అప్పారావు! ఆచారి పెళ్ళి చేసుకో బోతున్నాడని మొన్న వాళ్ళ నాన్నొచ్చి డిక్లేర్ చేశాడు."

"అసలీ ప్రెసిడెంట్ మీద నోకాన్ఫిడెన్స్ మోషన్ పేరు విన్నాను. మొన్న సినిమాలో ఆడాళ్ళపక్కని కూచుని కనిపించాడు." అన్నాను నేను

సుబ్బారావు సంజాయిషీ యిచ్చుకున్నాడు "నేను కూర్చోలేదు వాళ్ళొచ్చి నా పక్కని కూచున్నారు."

"మొన్న చిదానంద్ ఎలక్ష్యూషన్‌లో నెగ్గినప్పుడు లీల. గాలి వీచే వైపునుండి కంగ్రాచ్యులేషన్స్ చెప్తే వీడు థాంక్స్ చెప్పాడు" అన్నాడు శాస్త్రి

"అయితే అప్పుడు గలి ఎటువీస్తోందో చూశావా?" క్రాస్‌చేశాను నేను.

"ఆ చూశాను లీల తల్లో వున్న మొగలి పువ్వు వాసన నాకు తగిలింది."

"అయితే నువ్వూ అపవిత్రుడివై పోయావు పైగా నువ్వు హేమని ప్రేమించటంలా' అన్నాడు శర్మ

"ఏడిశావు లేవోయ్ పెద్ద నువ్వు కానట్టు అక్కడికి మొన్న నువ్వు మీ పక్కింటి అమ్మాయిదగ్గర పత్రిక తీసుకోలేదూ? అందులో ప్రేమలేఖ లేదూ?" అన్నాను నేను.

'యేం ప్రెసిడెంటు తక్కువతిన్నాడా రాణిని పెళ్ళి చేసుకుంటానని మాట యిచ్చాట్ట."

'ఛ ఛ యిదేనా మన అసోసియేషన్" అన్నాయి అన్ని కంఠాలూ ఒక్కసారిగా. సిగ్గునీ ఆనందాన్నీ నింపుకుని. ●


## దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము



హస్త ప్రయోగం, అంగము చిన్నదగుట సంభోగకాలమందు అకస్మాత్తుగా కృషించి అసంతృప్తి చెందుట శుక్లనష్టము, నపుంసకత్వము. (ఒక దోస్‌తో ఎన్నడు కనివిని ఎరుగనంత వీర్యస్థంభన కల్గి హాయినిచ్చును. స్త్రీవికోరు ప్రతి పురుషుడు వాడతగినది. స్వస్త్రుల) ఉబ్బసము. (దమ్ము) బోదకాళ్ళు, కుష్ఠు, బొల్లి. చర్మవ్యాధులు. కడుపునెప్పి. చెవుడు. పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును.

**శ్రీబాలాజీ వైద్యశాల, డా: పి.కుమారస్వామిదేవర**

**ట్రావెలర్సు బంగళారోడ్, తెనాలి. (ఎ. పి.)**